VASAVI GROUP
A Legacy of Trust. Since 1994.


# విశాల భారతి

1-1-2026

తెలుగు దినపత్రిక

www.vishalabharati.com
epaper.vishalabharati.com

గురువారం, హైదరాబాద్

సంపుటి:4 సంచిక: 1



VASAVI GROUP
You dream. We deliver.

3 DECADES OF TRUST

THINK HYDERABAD. THINK VASAVI GROUP.



LEGEND OF OUR TIMES AWARD 2025
AT HYBIZ TV REALTY AWARDS

CREATING LANDMARKS, BUILDING BONDS

With over three decades of legacy, Vasavi Group is committed to creating iconic landmarks that inspire generations. Renowned for trust, quality, and innovation, we craft homes and commercial spaces that blend aesthetic brilliance with functional excellence.

08 Million sq.ft. Built
17 Commercial Projects
30 Residential Projects
50 Million sq.ft. 5 Years Target
310 Acres Villa Plots Sold
4510 Apartments Built
25,000+ Happy Residents

+91 90191 00099
www.thevasavigroup.com

Members of CREDAI HYDERABAD | NAREDCO TELANGANA

SCAN TO DOWNLOAD ALL PROJECT BROCHURE

RESIDENTIAL | COMMERCIAL | RETAIL | IT PARKS | OPEN PLOTS



# స్వరాష్ట్ర ప్రజలపైన ప్రేమ లేదా?

రాష్ట్రంలో నడుస్తున్న రాజకీయం అందుకు భిన్నంగా కనిపిస్తుంది

**ఎన్నికల్లో ఇచ్చిన హామీలు చేసిన వాగ్దానాలు అమలు చేయడం వాటి కోసం ప్రయత్నించడం గతంలో చూసిన రాజకీయం. రాజకీయ పార్టీలకు ఎన్నికల మ్యానిఫెస్టోలు భగవద్గీత..బైబిల్, ఖురాన్ వంటివని..అందులో చెప్పిన హామీలు అమలు చేస్తాం..మాకు అధికారం ఇవ్వడంటూ ఓటర్లను అభ్యర్థించడం ఇప్పటిదాకా చూశాం. కాని తెలుగు రాష్ట్రాలలో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో నడుస్తున్న రాజకీయం అందుకు భిన్నంగా కనిపిస్తుంది.**



- మ్యానిఫెస్టోలో హామీలు పూర్తిగా అమలు కావడం లేదు
- హామీలు అమలు చేసే నయా పొలిటికల్ ట్రెండ్ కొనసాగుతుంది
- ఇందుకు తెలంగాణ ఉద్యమనేత మాజీ సీఎం కేసీఆర్ ఆద్యుడు
- అదే బాటలో కొనసాగుతున్నారు ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి
- పంచాయతీరాజ్ శాఖ కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి శృతి ఓజా

**విశాలభారతి, తెలంగాణ:**

ఎన్నికల్లో..మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా చెప్పని హామీలు అమలు చేసే నయా పొలిటికల్ ట్రెండ్ కొనసాగుతుంది. ఇందుకు తెలంగాణ ఉద్యమనేతడమాజీ సీఎం కేసీఆర్ ఆధ్యుడు కాగా..అదే బాటలో కొనసాగుతున్నారు ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి. జనం అడగని కోరికలతో పథకాలు తెచ్చిడబఎన్నికల్లో చెప్పిన హామీలు అమలు చేయకుండాడచెప్పని పథకాలు తేవడం తెలంగాణ రాజకీయాల్లో ఒరవడిగా మారిపోయింది. పాలకులు చెప్పిన హామీలు అమలు చేయకపోవడానికి ఆర్థిక సమస్యలు ఎంత కారణమో..చెప్పని హామీలు అమలు చేస్తుండటం వెనుక ఆర్థిక ప్రయోజనాలు అంతే కారణమన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల్లో మీరు అడగకుండానే రైతు బంధు..దళిత బంధు వంటి పథకాలు తెచ్చామని..ధరణి తీసుకొచ్చామని..కాళేశ్వరం కట్టామని..ఉద్యోగ విరమణ వయో పరిమితి పెంచామని..వేతనాలు పెంచామని మాజీ సీఎం కేసీఆర్ ఆయా వర్గాల ప్రజలకు పదేపదే చెప్పుకునే వారు.

మిగతా 4లో..

**పాఠకులకు,ప్రకటన కర్తలకు,మిత్రులకు శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు..**

**- రజిని పగిళ్ల, మేనేజింగ్ డైరెక్టర్**




# రూట్ మార్చిన బీజేపీ

- తెలంగాణలో కమలం పార్టీ రూట్ మార్చినట్టు తెలుస్తోంది
- వచ్చే ఎన్నికల్లో అధికారమే టార్గెట్ గా నేతలు పావులు
- సర్పంచ్ ఎన్నికల్లో కాషాయపార్టీకి ఊహించని రీతిలో మద్దతు
- ఇదే ఊపు కంటిన్యూ చేసే ఆలోచనలో కాషాయ లీడర్లు
- ఇటీవల తెలంగాణ బీజేపీ ఎంపీలకు ప్రధాని మోదీ క్లాస్ పీకారు
- అధికార పార్టీని ఎందుకు టార్గెట్ చేయడం లేదని ఉక్కిరిబిక్కిరి



03

# 'ఈ రోజు ఫెయిల్ అవ్వండి'

- పోలీస్ కమిషనర్ సజ్జనార్ మరోసారి మందుబాబులకు హెచ్చరిక
- కొత్త ఏడాది వేడుకలకు ఇది నా చివరి మెసేజ్ అంటూ ట్వీట్
- మద్యం సేవించి వాహనాలు నడపొద్దని ఆయన హెచ్చరించారు
- డ్రంకె డ్రైవ్ బ్రీత్ ఎనలైజర్ పరీక్షల్లో మీటర్ 35 దాటితే ఔట్ అన్నారు
- రోడ్డు మీద తేడా కొడితే జీవితం ఆగమయితదని వార్నింగ్ ఇచ్చారు
- తాగి వాహనం నడిపితే ఏమాత్రం సహించరని సజ్జనార్ పునరుద్ఘాటించారు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఐపీఎస్ సజ్జనార్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా మరోసారి మందుబాబులకు హెచ్చరికలు చేశారు. 'కొత్త ఏడాది వేడుకలకు ఇది నా చివరి మెసేజ్' అంటూ ఆయన ఆసక్తికరమైన ట్వీట్ చేయడం గమనార్హం. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని ఆయన హెచ్చరించారు. "ఈరోజు ఫెయిల్ కావడానికి ప్రయత్నించండి.. ఒకవేళ మీరు పాస్ అయితే చంచల్‌గూడ జైలుకు వెళ్తారు.. అక్కడ ఉచిత భోజనం కూడా ఉంటుంది' వ్యంగ్యంగా పోస్ట్ పెట్టారు. 'చదువుకు సంబంధించి పరీక్షలలో 35 మార్కులు వస్తే గట్టెక్కినట్టే.., కానీ డ్రంకె డ్రైవ్ బ్రీత్ ఎనలైజర్ పరీక్షల్లో మీటర్ 35 (బీఏసీ) దాటితే మాత్రం ఔట్ అవుతారు' అని మందుబాబులను ఆయన హెచ్చరించారు. 'పరీక్షల్లో ఫెయిలైతే ఏడాది మాత్రమే పోతది... కానీ రోడ్డు మీద తేడా కొడితే జీవితం ఆగమయితది' సజ్జనర్ సుతిమెత్తగా వార్నింగ్ ఇచ్చారు. . 'మన రహదారులు రక్తసిక్తం కావడానికి మేము అంగీకరించేది లేదు.. బాధ్యత కంటే మద్యం ఎక్కువని యువత భావిస్తే, చట్టపరంగా చర్యలు తప్పవు... ..నూతన సంవత్సరం కానుకగా ఆసుపత్రి బిల్లులు చెల్లించడం లేదా కేసు నమోదు చేయించుకోవడం కాకుండా.. సురక్షితంగా

మిగతా 3లో..

# న్యూఇయర్ విషెస్ తెలిపిన సీఎం

- నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సీఎం శుభాకాంక్షలు తెలిపారు
- కొత్త ఏడాది ఆశలు, ఆశయాలతో ముందుకు సాగాలని వెల్లడించారు
- భవిష్యత్తును సుస్థిరంగా నిర్మించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు
- విజన్ 2047 లక్ష్య సాధన కోసం దృఢంగా ముందడుగు వేస్తాం
- అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రాధాన్యతగా కొనసాగుతుందని తెలిపారు
- కొత్త ఏడాదిలో ప్రతి కుటుంబం సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలుగు రాష్ట్రాల్లో నూతన సంవత్సరానికి ఘన స్వాగతం పలుకుతూ ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రి, మంత్రులు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాది ఆశలు, ఆశయాలతో ముందుకు సాగేందుకు ఇదే సరైన సమయమని పేర్కొంటూ, గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని భవిష్యత్తును సుస్థిరంగా నిర్మించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత తమ జీవిత లక్ష్యాలపై స్పష్టత తెచ్చుకుని, క్రమశిక్షణతో ముందుకు సాగాలని నాయకులు సూచించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గడిచిన 2025 సంవత్సరం రాష్ట్రానికి కీలక మలుపుగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, ప్రజల నమ్మకాన్ని బలపరిచే విధంగా పాలన కొనసాగిందని తెలిపారు. సంక్షోభాలు, సవాళ్లను అధిగమిస్తూ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం దిశగా నడిపించిన సంవత్సరంగా 2025 చరిత్రలో నిలిచిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రానున్న కాలంలో మరింత వేగంగా అభివృద్ధి సాధించడమే లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కూడా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047' లక్ష్య సాధన కోసం ప్రభుత్వం మరింత దృఢంగా ముందడుగు వేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులు, మహిళలు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యతగా కొనసాగుతుందని తెలిపారు. కొత్త ఏడాదిలో ప్రతి కుటుంబం సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 2026 నూతన సంవత్సర సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త క్యాలెండర్ సంవత్సరంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో మన్యం ప్రాంత గిరిజనులకు ప్రత్యేక కానుకను ప్రకటించారు. గిరిజన మహిళల్లో రక్తహీనత, గర్భస్రావ సమస్యలను తగ్గించేందుకు అరకులోని ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ భవనం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇది గిరిజన ఆరోగ్య పరిరక్షణలో కీలక అడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు నిండాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కూడా శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమాంతరంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ విధంగా తెలుగు రాష్ట్రాల్లో నూతన సంవత్సరం రాజకీయ నాయకుల ఆశావహ సందేశాలతో ప్రారంభమైంది. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా, రాష్ట్రాలు మరింత అభివృద్ధి చెందేలా కొత్త ఏడాది దిశానిర్దేశం చేస్తుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. న్యూఇయర్ సెలబ్రేషన్స్ నేపథ్యంలో హైదరాబాద్‌లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. 31వ తేదీ రాత్రి 11గంటల నుంచి జనవరి 1వ తేదీ ఉదయం 2గంటల

మిగతా 3లో..



# పరిశుభ్రతపై గురి

- జీహెంఎంసీలో ఆస్తి పన్ను తక్కువగా చెల్లిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు
- జీహెచ్ఎంసీ ఆస్తి పన్ను వసూళ్లపై భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది
- ఏకంగా రూ.3,000 కోట్లు వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది
- డిసెంబర్ వరకు ఇప్పటికే రూ.1,512 కోట్లు వసూలు చేశామని తెలిపారు
- ఇది గత ఏడాదితో పోలిస్తే 8 శాతం అధికమని ఆయన వెల్లడించారు
- నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు

05

# ఆంధ్రప్రదేశ్‌తో పోరాడుతున్నాం

- పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు
- పోలవరం ప్రాజెక్టు నుంచి గోదావరి నీటిని మళ్లించడంపై అభ్యంతరం తెలిపారు
- రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆంధ్రప్రదేశ్‌తో పోరాడుతున్నామని చెప్పారు
- దీనిపై కేంద్రానికి లేఖలు పంపినట్టుగా మంత్రి ఉత్తమ్ వెల్లడించారు
- ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని కేంద్రాన్ని కోరామన్నారు
- ప్రతిపక్ష బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలను ఉత్తమ్ విమర్శించారు



03

# జాతివివక్షను అంతం చేయాలి

- డెహ్రాడూన్‌లో త్రిపురకు చెందిన ఎంబీఏ విద్యార్థిని దారుణ హత్య
- ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటుగా స్పందించారు
- మానవత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఘోరమైన నేరంగా అభిప్రాయపడ్డారు
- భారత రాజ్యాంగ విలువలకే విఘాతమని వ్యాఖ్యానించారు
- భారతదేశం జాతి వివక్ష, ద్వేషం వంటి విషాన్ని భరించలేదని చెప్పుకొచ్చారు
- కేంద్ర ప్రభుత్వంపై నైతిక, రాజ్యాంగపరమైన బాధ్యత ఉందని స్పష్టం చేశారు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** డెహ్రాడూన్‌లో త్రిపురకు చెందిన ఎంబీఏ విద్యార్థిని ఏంజెల్ చక్మా దారుణ హత్యపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటుగా స్పందించారు. జాతివివక్ష అనేది మానవత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఘోరమైన నేరంగా అభిప్రాయపడ్డారు.ఇది భారత

మిగతా 3లో..

# వైభవంగా న్యూఇయర్ వేడుకలు

- ప్రపంచ దేశాలు 2026కు స్వాగతం పలకడం ప్రారంభమైంది
- దక్షిణ పసిఫిక్ దేశాలు 2025కి ముందుగా వీడ్కోలు పలికాయి
- న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ నగరం 2026కి స్వాగతం పలికింది
- స్కై టవర్ నుంచి బాణసంచా ప్రదర్శనను ప్రారంభించారు
- నూతన సంవత్సరాన్ని స్వాగతించిన మొదటి ప్రధాన నగరంగా ఇదే
- మధ్యాహ్నం 3:30కి కిరిబాటి దీవులలో న్యూ ఇయర్ ప్రారంభమైంది
- పలు నగరాల్లో నూతన సంవత్సర వేడుకలు రద్దు చేశారు



**విశాలభారతి, ఇంటర్నేషనల్:**

ప్రపంచ దేశాలు న్యూ ఇయర్ 2026కు స్వాగతం పలకడం ప్రారంభమైంది. ప్రపంచంలో అందరి కంటే ముందుగా దక్షిణ పసిఫిక్ దేశాలు 2025కి ముందుగా వీడ్కోలు పలుకుతున్నాయి. ఆయా దేశాల్లో స్థానిక కాలమానాల ప్రకారం అర్ధరాత్రి 12 గంటలకు 2026 ఏడాదికి స్వాగతం పలుకుతున్నాయి. న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ నగరం కూడా కొత్త ఏడాది 2026కి స్వాగతం పలికింది. న్యూ ఇయర్‌కు స్వాగతం పలుకుతూ న్యూజిలాండ్‌లోని ఎత్తైన నిర్మాణం అయిన స్కై టవర్ నుంచి బాణసంచా ప్రదర్శనను ప్రారంభించారు. ఫైర్ క్రాకర్స్ షో ప్రారంభం కాగానే... ప్రజలు కొత్త ఏడాదికి స్వాగతం పలికి సంబరాల్లో మునిగిపోయారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా స్కై టవర్స్‌పై నుంచి ఫైర్ క్రాకర్స్ షో ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. వర్షంతో తడిసిన వేడుకలో నూతన సంవత్సరాన్ని స్వాగతించిన మొదటి ప్రధాన నగరంగా ఇది నిలిచింది. ఐదు నిమిషాల ప్రదర్శనలో

మిగతా 3లో..

విశాల భారతి

# వైభవంగా న్యూఇయర్ వేడుకలు



( మొదటిపేజీ తరువాయి )

240 మీటర్ల (787అడుగులు) స్కై టవర్ వివిధ అంతస్తుల నుంచి బాణసంచాను కాల్చారు. అయితే ఓ వైపు వర్షసూచన, ఆకాశంలో ఉరుములు ఉన్నప్పటికీ... అక్కడి ప్రజలు చాలా ఉత్సాహంతో న్యూ ఇయర్‌కు స్వాగతం పలికారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో న్యూజిలాండ్‌లోని నార్త్ ఐలాండ్ అంతటా చిన్న కమ్యూనిటీ ఈవెంట్‌లు రద్దు చేయబడ్డాయి. భారత కాలమానం ప్రకారం డిసెంబర్ 31న మధ్యాహ్నం 3:30 గంటలకు పసిఫిక్ మహాసముద్రంలోని కిరిబాటి దీవులలో న్యూ ఇయర్ ప్రారంభమైంది. అందుకే ఆ దీవులకు ''ఫస్ట్ టు సెలబ్రేట్''అనే బిరుదును కలిగి ఉంది. న్యూయార్క్ నగరం కంటే 24 గంటల ముందు, జీఎంటీ కాలమానం ప్రకారం డిసెంబర్ 31 ఉదయం 10.00 గంటలకు, భారత కాలమానం ప్రకారం డిసెంబర్ 31 మధ్యాహ్నం 3.30 గంటలకు.. కిరిబాటి దీవుల సమూహం కొత్త సంవత్సరానికి స్వాగతం పలికాయి. ఆ తర్వాత ఒక గంట వ్యవధిలోనే దక్షిణ పసిఫిక్‌లో కూడా టోంగా, సమోవా దేశాలు కూడా కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టాయి. అనంతరం న్యూజిలాండ్ కొత్త సంవత్సరాన్ని స్వాగతించింది. మరికాసేపట్లోనే ఆస్ట్రేలియా, జపాన్, దక్షిణ కొరియాలు కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టనున్నాయి. ఇలా నెమ్మదిగా పశ్చిమం వైపు ఉన్న దేశాలు కొత్త సంవత్సరానికి స్వాగతం పలకడం మొదలవుతుంది. అయితే ఒక్కో దేశం న్యూ ఇయర్‌కు స్వాగతం పలుకుతుంటే.. అమెరికాకు చెందిన సమోవా, బేకర్ ద్వీపాలు అన్ని ప్రాంతాల కంటే చివరగా న్యూ ఇయర్‌కు వెల్‌కమ్ చెబుతాయి. సమోవా కొత్త సంవత్సరాన్ని జరుపుకోవడానికి భూమిపై ఉండే చివరి ప్రదేశంగా గుర్తింపు పొందింది. ఇక్కడ జీఎంటీ కాలమానం ప్రకారం జనవరి 1న ఉదయం 11:00 గంటకు, భారత కాలమానం ప్రకారం జనవరి 1 సాయంత్రం 4:30 గంటలకు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతారు. భద్రతా కారణాలు, ఉగ్రదాడుల ముప్పు కారణంగా ప్రపంచవ్యాప్తంగా పలు నగరాల్లో నూతన సంవత్సర వేడుకలు రద్దు చేశారు. లాస్ ఏంజెల్స్‌లో వరుస బాంబు దాడులే లక్ష్యంగా కుట్ర పన్నిన నలుగురిని ఎఫ్‌బీఐ అరెస్టు చేసింది. ఈ క్రమంలో ఎఫ్‌బీఐ వివిధ దేశాలు హెచ్చరికలు జారీ చేసింది. ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలోని బోండై బీచ్‌లో ఇటీవల జరిగిన కాల్పుల్లో 15 మంది మరణించగా, 40 మందికి గాయపడ్డారు. ఈ నేపథ్యంలో, 15,000 మందికి పైగా పాల్గొనే బోండై బీచ్‌లోని పటాకుల ప్రదర్శనతో పాటు ఇతర వేడుకలు రద్దయ్యాయి. యూదుల భద్రత దృష్ట్యా అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. పారిస్‌లోని షాంప్స్ఎలీసీ వద్ద ప్రసిద్ధ సంగీత కార్యక్రమాన్ని పోలీసులు సూచన మేరకు రద్దు చేశారు. భారీ జనసమూహం, ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ముందస్తు జాగ్రత్త చర్యగా కార్యక్రమాన్ని రద్దు చేశారు. అయితే అధికారిక పటాకుల ప్రదర్శన మాత్రం జరుగుతుంది. టోక్యోలోని షిబుయా స్టేషన్ వెలుపల జరిగే ప్రపంచ ప్రసిద్ధ నూతన సంవత్సరం కౌంట్‌డౌన్ రద్దు చేశారు. భారీ రద్దీ కారణంగా గందరగోళ పరిస్థితులు ఏర్పడే ఆవకాశముందని అధికారులు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిషేధించారు. అయితే, న్యూయార్క్ నగరంలోని ప్రసిద్ధ టైమ్స్ స్క్వేర్ బాల్ డ్రాప్ మాత్రం ముందుగా నిర్ణయించిన ప్రకారం జరుగుతుందని అధికారులు వెల్లడించారు.

# న్యూఇయర్ విషెస్ తెలిపిన సీఎం

( మొదటిపేజీ తరువాయి )

వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని పోలీసులు తెలిపారు. ఫ్లైట్ టికెట్ ఉన్నవారికే ఎక్స్‌ప్రెస్ హైవేపైకి అనుమతి ఉంటుంది. బేగంపేట, టోలీచౌకీ ఫ్లైఓవర్ మినహా మిగిలిన ప్రాంతాల్లోని ఫ్లైఓవర్లన్నీ రాత్రి 10 గంటల నుంచి జనవరి 1వ తేదీ ఉదయం వరకు అవసరాన్ని బట్టి బంద్ చేస్తామని పోలీసులు తెలిపారు. అన్ని ప్రైవేట్ వాహనాలు సిటీలోకి రాకుండా ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా వెళ్లాలని సూచించారు. ట్యాంక్ బండ్, నెక్లస్ రోడ్ వంటి చోట్ల 31వ తేదీ రాత్రి 11గంటల నుంచి జనవరి 1వ తేదీ తెల్లవారుజామున రెండు గంటల వరకు వాహనాల రాకపోకలు నిషేధిస్తున్నట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని, డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు రాత్రి ఎనిమిది గంటల నుంచే కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. ర్యాష్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. న్యూఇయర్ వేడుకల సందర్భంగా డిసెంబర్ 31వ తేదీన అర్ధరాత్రి వరకు మెట్రో రైలు సేవలు అందుబాటులో ఉంటాయని ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ తెలిపింది. 31వ తేదీ అర్ధరాత్రి 1గంట వరకు మెట్రో సేవలను పొడిగించినట్లు తెలిపారు. సాధారణంగా రాత్రి 11గంటలకే చివరి మెట్రో ప్రారంభ స్టేషన్ల నుంచి బయలుదేరుతుంది. న్యూఇయర్ వేడుకల సందడిని ఆస్వాదించి సురక్షితంగా గమ్యస్థానం చేరేందుకు వీలుగా 31వ తేదీ అర్ధరాత్రి 1గంటల వరకు మెట్రో రైళ్లు నడవనున్నాయి.

# ప్రతి ఒక్కరూ రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**విశాలభారతి, ఆదిలాబాద్ జిల్లా:** ప్రతి పౌరుడు భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం స్థానిక బొక్కల్‌గూడలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికి గ్రామదేవతకు పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్‌తో పాటు అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రాజ్యాంగం గురించి అవగాహన కలిగి ఉండాలని, అన్ని వర్గాల ప్రజలకు హక్కులు రాజ్యాంగం ద్వారానే లభిస్తున్నాయని తెలిపారు. విద్య ద్వారా గౌరవం లభిస్తుందని, విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. ఆడపిల్లలకు ఎలాంటి పరిమితులు విధించకుండా తల్లిదండ్రులు వారి విద్య, భవిష్యత్తుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. సమాజంలో మద్యం, మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత చెడిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ, వాటిపై జిల్లా యంత్రాంగం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవిస్తూ సేవాభావంతో పనిచేయాలని, మంచి పనుల ద్వారా సమాజంలో చిరస్థాయిగా నిలవాలని సూచించారు. గుట్కా వంటి క్యాన్సర్ కారకమైన చెడు అలవాట్లను విడిచిపెట్టి, ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ కొత్త సంవత్సరం నుండి మంచి తీర్మానాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం వృద్ధులకు చేతికర్రలు, మంకీ క్యాపులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, అర్బన్ తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ అశోక్, ఎంఈవో సోమయ్య, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శశికాంత్, తోట విజయ్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవిదాస్, రెవెన్యూ సిబ్బంది ప్రకాష్, కాలనీ వాసులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌తో పోరాడుతున్నాం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



పోలవరం ప్రాజెక్టు నుంచి గోదావరి నీటిని మళ్లించడంపై తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆంధ్రప్రదేశ్‌తో పోరాడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ పోలవరంబనకచర్ల లింక్ ప్రాజెక్ట్ గురించి ప్రస్తావిస్తూ.. దీనిని ఇప్పుడు పోలవరంనల్లమల సాగర్ లింక్ ప్రాజెక్ట్‌గా మార్చారని అని చెప్పారు. 'ఈ ప్రాజెక్టులు 1980 గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్, పోలవరం నీటిపారుదల ప్రాజెక్టుకు ఇచ్చిన సీడబ్ల్యూసీ టీఏసీ క్లియరెన్స్, 2014 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, కేంద్ర జల సంఘం మార్గదర్శకాలను ఉల్లంఘిస్తున్నాయని తెలంగాణ నిరంతరం వాదిస్తోంది.' అని ఉత్తమ్ కుమార్ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రణాళికల గురించి తెలుసుకున్న తర్వాత.. కేంద్రానికి లేఖలు పంపినట్టుగా మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. ఏపీ ఉల్లంఘనల కారణంగా అంచనాలను తిరస్కరించాలని లేఖలో పేర్కొన్నట్టుగా తెలిపారు. ఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న వివరణాత్మక చర్యను ఉత్తమ్ కుమార్ వివరించారు. కేంద్ర ప్రభుత్వ నిపుణుల అంచనా కమిటీ కూడా ఈ అంశంలో జోక్యం చేసుకుందన్నారు.

బనకచర్ల, నల్లమల ప్రాజెక్టులు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని కేంద్రానికి లేఖ రాశామని ఉత్తమ్ కుమార్ వెల్లడించారు. ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని కేంద్రాన్ని కోరామన్నారు. ఫలితంగా పర్యావరణ శాఖ ఏపీ ప్రతిపాదనను వెనక్కి పంపిందన్నారు. కేంద్ర జలశక్తి, కేంద్ర జల సంఘం అభ్యంతరాలు తెలిపాయని గుర్తు చేశారు. జులై భేటీలో పోలవరం, బనకచర్ల అజెండాగా చర్చడాన్ని తిరస్కరించామన్నారు. గోదావరి జలాల్లో 968 టీఎంసీల పరిరక్షణకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామని స్పష్టం చేశారు మంత్రి ఉత్తమ్.

ప్రతిపక్ష బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలను ఉత్తమ్ విమర్శించారు. 'తెలంగాణ రాష్ట్ర నీటి హక్కులను కాపాడటానికి మేం పూర్తిగా కట్టుబడి ఉన్నాం. మా అభ్యంతరాల ఫలితంగా ఈ సంవత్సరం ప్రారంభంలో నిపుణుల కమిటీ తిరస్కరించింది. పోలవరం, నల్లమలసాగర్ డీపీఆర్‌కు ఆంధ్రప్రదేశ్ పిలవగానే సుప్రీంకోర్టులో పిటిషన్ వేశాం. ఆంధ్రప్రదేశ్ ఏకపక్షంగా కొనసాగకుండా నిరోధించడానికి ఇది ఉపయోగపడుతుంది. వరద జలాలు కేటాయించకుండానే ఉన్నాయి. రెండు రాష్ట్రాల సంప్రదింపులు తప్పనిసరిగా ఉండాలి.' అని మంత్రి ఉత్తమ్ చెప్పారు.

పోలవరంనల్లమలసాగర్ ప్రి ఫీజిబిలిటీ రిపోర్ట్‌కు సెంట్రల్ వాటర్ కమిషన్ ఇంకా ఎలాంటి ఆమోదం తెలపలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో హరీశ్ రావు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించడం మాజీ మంత్రికి అలవాటుగా మారిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ నీటి హక్కులను కాపాడటంలో ఎక్కడా రాజీ పడదని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, బనకచర్ల ద్వారా ఏపీకి అక్రమంగా నీటి తరలింపును అడ్డుకునేందుకు ఇప్పటికే కేంద్రానికి ఫిర్యాదు చేశామని మంత్రి తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ నీటి హక్కులను ఏపీకి తాకట్టు పెట్టారని ఆయన విమర్శించారు. గోదావరి, కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్ వాడుకుంటే తప్పేంటని నాడు కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా మాట్లాడలేదా అని ఉత్తమ్ కుమార్ రెడ్డి నిలదీశారు. గత పదేళ్ల పాలనలో సాగునీటి ప్రాజెక్టులను బీఆర్ఎస్ నేతలు సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు.

పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలను మంత్రి తిప్పికొట్టారు. ఈ ప్రాజెక్టు ద్వారా కేవలం 45 టీఎంసీలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుందన్న వార్తల్లో నిజం లేదని ఆయన వివరించారు. సీడబ్ల్యూసీ వ్యక్తం చేసిన సాంకేతిక అభ్యంతరాల కారణంగానే మొదటి విడతలో 45 టీఎంసీల అనుమతి కోరామని స్పష్టం చేశారు. రెండో విడతలో మరో 45 టీఎంసీల నీటిని కేటాయించాలని ఇప్పటికే కేంద్రానికి అధికారికంగా లేఖ రాశామని, మొత్తం 90 టీఎంసీల లక్ష్యంతోనే ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.

కాంగ్రెస్ హయాంలో ప్రతి ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే తమ లక్ష్యమని ఉత్తమ్ కుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు. రాజకీయ లబ్ధి కోసం అవాస్తవాలు ప్రచారం చేయడం మానుకోవాలని హరీశ్ రావుకు హితవు పలికారు. గత ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఇప్పుడు లేనిపోని విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. ప్రాజెక్టుల విషయంలో తమ చిత్తశుద్ధిని ఎవరూ శంకించలేరని, రాష్ట్ర ప్రయోజనాలే తమకు పరమావధి అని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# రూట్ మార్చిన బీజేపీ



**విశాలభారతి, తెలంగాణ:**

తెలంగాణలో కమలం పార్టీ రూట్ మార్చినట్టు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో అధికారమే టార్గెట్ గా నేతలు పావులు కదుపుతున్నట్టు తెలుస్తోంది. ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో కాషాయ పార్టీకి ఊహించని రీతిలో మద్దతు దొరికింది. దాంతో ఇదే ఊపు కంటిన్యూ చేసే ఆలోచనలో కాషాయ లీడర్లు ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఇన్నాళ్లు కాంగ్రెస్ పార్టీని కమలం పార్టీ నేతలు టార్గెట్ చేయలేదు.. కేవలం బీఆర్ఎస్ పార్టీని మాత్రమే విమర్శలు గుప్పించారు. కానీ ఇటీవల తెలంగాణ బీజేపీ ఎంపీలకు ప్రధాని మోదీ క్లాస్ పీకారు. తెలంగాణలో అధికార పార్టీని ఎందుకు టార్గెట్ చేయడం లేదని ఉక్కిరిబిక్కిరి చేశారు. దాంతో కాషాయ పార్టీ లీడర్లు.. కాంగ్రెస్ పార్టీని ఇరుకున పెట్టేందుకు రెడీ అయ్యారని టాక్ వినిపిస్తోంది. ఇటీవల తెలంగాణ బీజేపీ ఎంపీలపై ప్రధాని మోదీ సీరియస్ అయ్యారని తెలుస్తోంది. రాష్ట్రంలో ఎనిమిది ఎంపీల పనితీరుపై ప్రధాని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు సమాచారం. ఢిల్లీలో తెలుగు రాష్ట్రాల ఎంపీలతో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ నిర్వహించిన ప్రధాని మోదీ.. మొత్తం మంది ఎంపీలున్నా ప్రధాన ప్రతిపక్షంగా పార్టీ ఎందుకు బలోపేతం కావడం లేదని ప్రశ్నించారట. ప్రజల్లో మంచి ఆదరణ ఉన్నప్పటికి వెనకబడటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారట. అంతేకాకుండా సోషల్ మీడియా నిర్వహణలోనూ ఎంపీలకు ప్రధాని చురకలు అంటించారట. ముఖ్యంగా బీజేపీ ప్రధాని ప్రత్యర్థి.. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ సోషల్ మీడియా కంటే బీజేపీ తెలంగాణ సోషల్ మీడియా వెనుకబడి ఉందని మండిపడ్డారట. అయితే ప్రధాని పక్కా ఆధారాలతో ఎంపీలకు క్లాస్ తీసుకోవడంతో నేతలంతా షాక్ అయ్యారని తెలుస్తోంది. అయితే అధికార పార్టీని టార్గెట్ చేయాల్సిన నేతలు..ప్రతిపక్ష పార్టీని తిట్టడంతో ప్రయోజనం లేదని ముఖంమీదే తెగేసి చెప్పడంతో.. నేతలు రూట్ మార్చినట్టు తెలుస్తోంది.

ఆ తర్వాత ఢిల్లీలో తెలంగాణ బీజేపీ ఎంపీలు కీలక సమావేశం నిర్వహించినట్టు ప్రచారం సాగుతోంది. ఈ సమావేశంలో ఇద్దరు కేంద్రమంత్రులతో పాటు.. మిగతా ఎంపీలు, రాజ్యసభ సభ్యులు పాల్గొన్నట్టు సమాచారం. ఈ సందర్భంగా ప్రధాని మోదీ క్లాస్ తీసుకున్న వ్యవహారంపై నేతలు చర్చించినట్టు టాక్. అయితే రాష్ట్రంలో నేతల మధ్య వర్గపోరు.. ఢిల్లీ వరకు చేరిన నేపథ్యంలో నేతలంతా కలిసి పని చేయకపోతే.. కష్టమేనన్న ఆలోచనకు వచ్చినట్టు తెలిసింది. ఇకమీదట నేతలంతా కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయించారట. అలాగే త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కలిసి సమన్వయం చేసుకోవాలని డిసైడ్ అయ్యారట. ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికల్లో దెబ్బతిన్న తెలంగాణ బీజేపీ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలపై ఫోకస్ పెట్టిందట. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తో సమానంగా అత్యధిక స్థానాలను కైవసం చేసుకున్న బీజేపీ ఈసారి హైదరాబాద్ మేయర్ పీఠాన్నిచేపట్టాలని కసితో ఎన్నికల బరిలోకి దిగాలని యోచిస్తోందట. ఇందుకోసం తెలంగాణలో బీజేపీకి ప్రత్యేక వ్యూహం అమలు చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. అంతేకాకుండా ఈసారి అధికార పార్టీని గట్టిగా టార్గెట్ చేయాలని కమలం పార్టీ నేతలు ఓ అంచనాకు వచ్చారని తెలిసింది.

ఈ నేపథ్యంలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి రంగంలోకి దిగిపోయారు. అధికార కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేశారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు ములాఖత్ అయ్యాయని విమర్శలు గుప్పించారు. ఎం రేవంత్ రెడ్డి కుర్చీ పరిరక్షణ కోసమే పని చేస్తున్నారని మండిపడ్డారు. అసలు కృష్ణాజలాల్లో చేసిన తప్పులను డైవర్ట్ చేసేందుకే హరీశ్ రావు బనకచర్ల అంశం తెరపైకి తీసుకువచ్చారన్నారు. అసలు బనకచర్లకు ఎలాంటి అనుమతులు రాలేదని స్పష్టం చేశారు. కాగా హరీశ్ రావు మాత్రం ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు ఆపలేదని నల్లమలసాగర్ పేరుతో చేపడుతోందని ఆరోపించారు. నల్లమలసాగర్ కు సీడబ్ల్యూసీ అనుమతులు కూడా ఇచ్చిందని బనకచర్ల కంటే నల్లమలసాగర్ డబుల్ డేంజర్ అని ఇంత జరుగుతున్నా తెలంగాణ ప్రభుత్వం మేల్కోవడం లేదని ఆరోపించారు. అయితే హరీశ్ రావు కామెంట్స్‌కు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా కౌంటర్ ఇచ్చారు. పోలవరంనల్లమలసాగర్ ప్రీ ఫీజిబులిటీ రిపోర్టు సీడబ్ల్యూసీ ఆమోదించలేదని ఈ విషయంలో హరీశ్ రావు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మొత్తంమీద కాంగ్రెస్ ను అన్ని విషయాల్లో టార్గెట్ చేయాలని కమలం పార్టీ ఫిక్స్ అయ్యారని తెలుస్తోంది. ఇన్నాళ్లు ఒకలెక్క.. రేపటినుంచి మరో లెక్క అని కమలం నేతలు చెబుతున్నారు. ఇక అసెంబ్లీ సమావేశాల్లోనూ కమలం పార్టీ నేతలు అధికార పార్టీపై దండయాత్ర చేసేందుకు రెడీ అయ్యారని ప్రచారం సాగుతోంది. మొత్తంగా కమలం పార్టీ నేతల దూకుడు ఏ మేరకు వర్కవుట్ అవుతుందో తెలియాలంటే మాత్రం కొద్ది రోజులు ఆగాల్సిందే అంటున్నారు పొలిటికల్ పరిశీలకులు.

# జాతివివక్షను అంతం చేయాలి

( మొదటిపేజీ తరువాయి )



రాజ్యాంగ విలువలకే విఘాతమని వ్యాఖ్యానించారు. జాతివివక్ష ఏ రూపంలో ఉన్నా దానిని సహించకూడదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఏంజెల్ చక్మా దారుణ హత్యను తీవ్రంగా ఖండించిన కేటీఆర్ వివక్ష, అధికార దుర్వినియోగం కలిస్తే ఎంతటి ఘోరమైన పరిణామాలు ఎదురవుతాయో అనడానికి ఈ దారుణ హత్యనే ఒక ఉదాహరణ అని అన్నారు. ఇటువంటి నేరాలు కేవలం విడిగా జరిగిన సంఘటనలు కావని ద్వేషాన్ని, వివక్షను సహించడం వల్ల కలిగే ముప్పుకు ఇవి ఒక హెచ్చరిక అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. 'భారతదేశం జాతి వివక్ష, ద్వేషం వంటి విషాన్ని భరించలేదు'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు.'భిన్నత్వంలో ఏకత్వం అనే పునాదిపై నిర్మించబడిన మన దేశం, ఇలాంటి విద్వేషాలను భరిస్తూ మనుగడ సాగించలేదు. న్యాయం అందించడంలో ఎటువంటి రాజీ ఉండకూడదు. జాతివివక్ష అది ప్రత్యక్షంగా ఉన్నా లేదా పరోక్షంగా ఉన్నా...దానిపై'జెరో టాలరెన్స్ (కఠిన వైఖరి)'ని ప్రదర్శించాలి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వంపై నైతిక, రాజ్యాంగపరమైన బాధ్యత ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. జాతి వివక్షతో కూడిన మాటలు, ప్రవర్తించిన తీరు మరియు రెచ్చగొట్టే చర్యలను తీవ్ర నేరంగా పరిగణించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.ఈ చర్యలపై కఠిన శిక్షలు అమలు చేసేలా స్పష్టమైన చట్టాలను తీసుకురావాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.జాతి వివక్ష, ద్వేషంతో కూడిన దాడులు జరిగినప్పుడు తక్షణమే అరెస్ట్ చేయడం, విచారణ వేగవంతం చేసి నిందితులకు కఠిన శిక్ష పడేలా చట్టంలో నిబంధనలు రూపొందించాలని బాధ్యత అనేది పక్షపాతంగా ఉండకూడదు'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. భారత రాజ్యాంగం పౌరులందరికీ సమానత్వం మరియు గౌరవం కల్పించింది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. జాతి వివక్ష నుండి పౌరులను రక్షించడం అంటే కేవలం శాంతిభద్రతల సమస్య మాత్రమే కాదని...అది దేశం యొక్క మానవ హక్కుల నిబద్ధతకు నిదర్శనమని కేటీఆర్ అన్నారు.'వివక్షను పెంచి పోషిస్తే అది వ్యవస్థలను భ్రష్టు పట్టించి, ప్రాణాలను ప్రమాదంలో పడేస్తుంది'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం కేవలం మాటలతో సరిపెట్టకుండా.. ఇలాంటి నేరాలు మళ్లీ పునరావృతం కాకుండా కఠినమైన చట్టపరమైన రక్షణలు, పకడ్బందీ అమలు చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు. డెహ్రాడూన్‌లో డిసెంబర్ 9న తమ్ముడు మైఖేల్‌తో కలిసి ఎంబీఏ విద్యార్థి ఏంజెల్ చక్మా(24) షాపింగ్ చేస్తున్నాడు.అయితే స్థానిక యువకులు 'చైనీస్','చింకీ','మోమో'అనే జాతి వివక్షతో కూడిన పదాలతో వారిని అవమానించారు.దీంతో ఏంజెల్ చక్మా ఆయన సోదరుడు మైఖేల్ అభ్యంతరం తెలియజేశారు.దీంతో ఆరుగురు దుండగులు కత్తి, గాజు బ్రేస్‌లెట్‌తో దాడికి పాల్పడ్డారు.

# 'ఈ రోజు ఫెయిల్ అవ్వండి'

( మొదటిపేజీ తరువాయి )



ఇంటికి వెళ్లడం మంచిది' ఆయన హితవు పలికారు. తాగి వాహనం నడిపితే హైదరాబాద్ పోలీసులు ఏమాత్రం సహించరని సజ్జనార్ పునరుద్ఘాటించారు. అందరికీ 2026 న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. తాగి వాహనాలతో రోడ్లపైకి వస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరంలోని మొత్తం 120 ప్రాంతాల్లో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. మద్యం సేవించి పట్టుబడితే భారీ జరిమానా, వాహనాలను సీజ్ చేస్తామని పేర్కొన్నారు. అంతేకాదు, జైలు శిక్ష, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు వంటి చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు. వేగంగా వాహనం నడపడం, బహిరంగ ప్రదేశాల్లో న్యూసెన్స్ చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయని అన్నారు. రాత్రి 7 గంటల నుంచే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు మొదలవుతాయని, అర్ధరాత్రి ఒంటి గంట వరకే వేడుకలకు అనుమతించనున్నట్టు స్పష్టం చేశారు. సమయం మించి వేడుకలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా డీజేలు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. బ్యాక్ డోర్‌లో మద్యం విక్రయించొద్దని మద్యం దుకాణాలకు కూడా నగర కమిషనర్ సూచించారు. క్యాబ్‌లు, ఆటో డ్రైవర్లు రైడ్ నిరాకరిస్తే ఉపేక్షించబోమని అన్నారు. ఇక, నగరంలో పలు ఫ్లైఓవర్లను ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పోలీసులు మూసివేశారు.

హైదరాబాద్ నగరంలో ఈ ఏడాది పోలీసులు వినూత్నంగా చేపట్టిన ఆపరేషన్ చబూతర్ అనేది న్యూ ఇయర్ వేడుకల పేరుతో జరిగే ఆగడాలను, చట్టవ్యతిరేక కార్యకలాపాలను, నిబంధనలను ఉల్లంఘించి , అమాయకుల ప్రాణాలను తీసే సరదాలను అడ్డుకోవడం. ఈ ఆపరేషన్ చబూతర్ లక్ష్యం న్యూ ఇయర్ వేడుకల్లో క్రైమ్ సాధ్యమైనంత వరకూ కట్టడి చేయడం. ఒక్కమాటలో చెప్పాలంటే మీ వేడుకలు, ఇతర కుటుంబంలో విషాదాన్ని నింపకుండా చట్టపరిధిలో అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడమే ఈ ఆపరేషన్ చబూతర్ లక్ష్యం. డిసెంబర్ 31వ తేదీ టార్గెట్ గా వారం రోజుల ముందు నుంచే హైదరాబాద్ నగర వ్యాప్తంగా ఆపరేషన్ చబూతర్ ను షురూ చేశారు పోలీసులు. అస్సలు కథ మరి కొద్ది గంటల్లో ప్రారంభం కానుంది. 31వ తేదీన సరదాల పేరుతో గీత దాటొద్దంటూ ముందు నుంచే నగర ప్రజలను అప్రమత్తం చేసారు పోలీసు ఉన్నతాధికారులు. గతంలో ఎన్నడూ లేనంతగా ఈ ఏడాది ఏకంగా నగరంలో 100కుపైగా ప్రాంతాల్లో ఏకకాలంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిర్వహించబోతున్నారు. ఆరోజు రాత్రి నుంచి మరుసటి రోజు తెల్లవారుజామున 3గంటల వరకూ నాన్ స్టాప్ గా నగరవ్యాప్తంగా 126 ప్రత్యేక బృందాలతో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగనున్నాయి. ఈ తనిఖీలలో మద్యం సేవించి పట్టుబడితే ఈసారి ఏకంగా 6 నెలలు జైలు జీవితం , డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడంతో పాటు న్యూ ఇయర్ బంపర్ ఆఫర్ గా 10వేలు ఫైన్ వేయడం తప్పదంటున్నారు. ఇలా నగరంలో తప్పతాగి ప్రాణాలు తీసే వాహనదారులకు డిసెంబర్ 31వ తేది చుక్కలు చూపించనున్నారు పోలీసులు. న్యూయర్ రోజు ఫ్యామిలితో ఉంటారా లేక తప్పతాగి వాహనం నడిపి జైల్లో ఉంటారా మీరే తేల్చుకోండంటూ , మందుబాబుకు ఓపెన్ చాలెంజ్ విసిరారు. పార్టీ అంటే డ్రగ్స్ , డ్రగ్స్ ఉంటేనే పార్టీలో మజా అనేంతలా హైదరాబాద్ లో డ్రగ్స్ కల్చర్ పెరిగిపోయింది. అందులో న్యూ ఇయర్ పార్టీలంటే చెప్పక్కర్లేదు. ఈ నేపథ్యంలో డ్రగ్స్ సరఫరా ముఠాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. టెలిగ్రామ్, వాట్సాప్ లలో కోవర్టు గ్రూపులలో డీల్స్ ఫిక్స్ చేస్తున్న ముఠాలను టార్గెట్ చేశారు.

# స్వరాష్ట్ర ప్రజలపైన.. ప్రేమ లేదా?

( మొదటిపేజీ తరువాయి )

అయితే ఎన్నికల్లో ఇచ్చిన దళిత సీఎం, కేజీ టూ పీజీ ఉచిత విద్య, దళితులకు మూడెకరాల భూమి వంటి ఎన్నో హామీలు, కుర్చీ వేసుకుని మరి..పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్న హామీలను మాత్రం అమలు చేయలేదు. ఎన్నికల్లో చెప్పని భూముల అమ్మకాలు, ఔటర్ టెండర్ వంటివి ఎన్నో చేసేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే కేసీఆర్ ఉద్యమ కాలంలో 2014, 2018ఎన్నికల సమయంలో చేసిన హామీలలో ఎన్నింటినో అమలు చేయని తీరు..ఎన్నికల్లో చెప్పని పథకాలెన్నో అమలు చేసిన వైనం..ఆయన తాలుకా రాజకీయాలకు నిదర్శనంగా కనిపిస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి, ఆయన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు..420హామీలు ఇచ్చి వాటిని నమ్మేందుకు ఇబ్బడిముబ్బడిగా బాండ్ పేపర్లు రాసిచ్చి మరి అధికారంలోకి వచ్చారు. ఇందులో ప్రధానంగా ఆరు గ్యారంటీల పథకాల అమలుపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వాటిలో మహిళలకు ఉచిత ఆర్టీసీ పథకం. నిజానికి ఈ హామీ ప్రజల నుంచి వచ్చిన డిమాండ్ గా కాకుండా ..కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీగా మాత్రమే తెరపైకి వచ్చింది. ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు కొనసాగిస్తున్నారు. ఇలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల పథకం, రాజీవ్ ఆరోగ్య శ్రీ సహాయం పెంపు, ధాన్యంకు రూ.500బోనస్ వంటి హామీలను



అమలు చేస్తున్నారు. అయితే ఆరు గ్యారంటీల్లోని కీలకమైన మహిళలకు నెలకు రూ.2,500ఆర్థిక సహాయం, రూ.4వేలు పెన్షన్ మాత్రం అటకెక్కించారు. అలాగే ఆడపిల్లల పెళ్లికి రూ.లక్ష సహా తులం బంగారం, విద్యార్థినిలకు స్కూటీలు, కౌలు రైతులకు రైతు భరోసా వంటి హామీల ఊసు లేదు. గత ప్రభుత్వం తమ నెత్తిపై వేసిన అప్పులు, ఆర్థిక వనరుల కొరత వంటి సమస్యలతో తాము ఆయా హామీల అమలు వాయిదా వేసుకోవాల్సి వస్తుందంటూ కాంగ్రెస్ పాలకులు చెబుతున్నారు. అప్పులు, ఆర్థిక వనరుల కొరత సమస్యలే తమ ఎన్నికల హామీల అమలుకు అడ్డంకిగా మారాయన్నది నిజమైతే ఎన్నికల్లో ఇవ్వని హామీలు..చెప్పని కార్యక్రమాల అమలుకు నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయన్నదానిపై కాంగ్రెస్ పాలకులు జవాబు చెప్పక తప్పదు. ఎన్నికల్లో చెప్పని ఫ్యూచర్ సిటీ నిర్మాణం..కొత్త రహదారులు, ఎలివేటెడ్ కారిడార్లు, పలు భవనాలు వంటివి ఎన్నో కార్యక్రమాలు..ప్రధానంగా వందలు, వేల కోట్లతో ఖర్చుతో కూడిన కాంట్రాక్టులు, కమిషన్లతో కూడిన కార్యక్రమాలు తెరపైకి వచ్చాయి. భారీ ఖర్చులతో కూడిన అందాల పోటీలు, గ్లోబల్ సమ్మిట్ వంటి అంతర్జాతీయ ఈవెంట్లు నిర్వహించారు. కొత్తగా గ్రేటర్ హైదరాబాద్ ను మూడు కార్పోరేషన్లుగా ఏర్పాటుకు సిద్ధమయ్యారు. అప్పులు, ఆర్థిక వనరుల లోటుతో ఇబ్బంది పడుతున్న ప్రభుత్వానికి పాత హామీల అమలే గుది బండగా ఉన్నప్పుడు..ఇలాంటి కొత్త ఆలోచనలు ఎందుకన్న ప్రశ్న వినిపిస్తుంది. కాంగ్రెస్ ఎన్నికల్లో చెప్పిన ఎస్ఎల్బీసీ, పాలమూరు రంగారెడ్డి, తమ్మిడి హట్టి, డిండి ఎత్తిపోతల వంటి పెండింగ్ ప్రాజెక్టుల పనుల పూర్తి దిశగా పెద్దగా పురోగతి లేదు. పైగా ఎన్నికల్లో చెప్పని కొడంగల్ ఎత్తిపోతల పథకం కొత్తగా తెరపైకి వచ్చింది. కాళేశ్వరానికి ప్రత్యామ్నాయంగా తమ్మిడి హట్టి ప్రాణహిత చేవెళ్ల నిర్మాణం చేపడుతామంటున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ తరహాలోనే ఎన్నికల్లో చెప్పని హామీలను వెనక్కి నెట్టేసి..కొత్త పథకాలు.. కార్యక్రమాలతో హడావుడి చేస్తుంది. కాళేశ్వరంలో లక్ష కోట్లు కుమ్మరించి కమిషన్లు కొట్టేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని ఆరోపించిన కాంగ్రెస్ పాలకులు..ఎన్నికల్లో చెప్పని ఫ్యూచర్ సిటీ వంటివాటిని నెత్తిన పెట్టుకుని..ఇచ్చిన హామీల అమలును పడకేయించడం ఏమిటన్న ప్రశ్నను ఎదుర్కొనక తప్పదు. రిటైర్డు ఉద్యోగుల బకాయిలు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలు, విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్..గురుకులాలకు భవనాలు వసతుల కల్పనకు నిధులు ఇవ్వడంలో తంటాలు పడుతున్న ప్రభుత్వం మ్యానిఫెస్టోలో లేని కొత్త కార్యక్రమాలతో మరిన్ని ఆర్థిక కష్టాలు ఎందుకు తెచ్చుపెట్టుకుంటుందన్న వాదన వినిపిస్తుంది. తాజాగా తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త వివాదాన్ని రాజేసుకుని సెల్ఫ్ గోల్ కు తెరలేపింది. ఇక్కడే సరికొత్త వివాదానికి బీజం పడింది. కేవలం ఆంధ్రకు వెళ్లే ప్రయాణికులకు టోల్ ఫ్రీ ప్రకటించి తెలంగాణలోని ఇతర జాతీయ రహదారుల మీదుగా తమ సొంత జిల్లాలకు వెళ్లే ప్రజలకు టోల్ ఫ్రీ ఎందుకు కేంద్రాన్ని అడగలేదన్న వాదన స్వరాష్ట్ర ప్రజల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వానికి బలంగా ఎదురవుతుంది. మేడారం జాతరకు వెళ్లే భక్తులకు టోల్ ఫ్రీ అమలు చేస్తారా అన్న ప్రశ్న తెరపైకి రావడం సర్కార్ కు మరింత సంకటంగా మారింది. అసలు ఎవరూ అడగని ఉచిత బస్సు పథకం మాదిరిగా ఈ టోల్ ఫ్రీ గొడవ ఎందుకు ఎత్తుకున్నారన్నంటూ సొంత పార్టీ వారే విమర్శిస్తున్నారు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**నిజామాబాద్ జిల్లా, విశాలభారతి:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు కలెక్టర్ ఇలా త్రిపాఠి శుభాకాంక్షలు ప్రకటించారు. 2026 ఏడాది ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, అందరి ఇళ్లలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో కొత్త సంవత్సరంలో రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ జిల్లాను ప్రగతి బాటలో పయనింపజేసేందుకు కలిసికట్టుగా కృషిని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.

## బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

**స్వాగతం పలికిన అదనపు కలెక్టర్లు, అధికారులు**



**నిజామాబాద్ జిల్లా, విశాలభారతి:** నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా ఇలా త్రిపాఠి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మధ్యాహ్నం 2.40 గంటల సమయంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న జిల్లా కలెక్టర్ ను అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కలెక్టర్ ను పలువురు శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి పరిచయం చేసుకున్నారు. కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్ కు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.

## అక్రమ నిర్మాణాలు కూల్చివేత

**మదనపల్లిలో రెవెన్యూ కొరడా**



**రాజేంద్రనగర్, విశాలభారతి:** అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు నేల మట్టం చేశారు. బుధవారం శంషాబాద్ మండలం మదనపల్లిలో సర్వేనెంబర్ 50లో అక్రమ నిర్మాణాలను రెవెన్యూ సిబ్బంది కూల్చివేశారు. సర్వేనెంబర్ 50లో అసైన్డ్ భూమి ఉంది. అక్రమార్కులు అందులో ఆక్రమించుకొని వివిధ నిర్మాణాలతో పాటు ఫ్రీ క్యాస్ట్ గోడలు నిర్మించారు. శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్ ఆదేశాలతో రెవెన్యూ సిబ్బంది జెసిబిల సాయంతో కూల్చివేతలు చేపట్టారు. అనంతరం తహసీల్దార్ రవిందర్ దత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్కారు భూముల పరిరక్షణకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

## త్వరలో 600 కోట్లతో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం

**జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**



**ఎల్బీనగర్, విశాలభారతి:** పనామా నుంచి వార్డ్ అండ్ డీడ్ స్కూల్ వరకు తరచూ జరుగుతున్న ప్రమాదాలను పూర్తిగా అరికట్టాలనే సంకల్పంతో, స్థానిక వ్యాపారస్తులకు మరియు పరిసర కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 600 కోట్ల రూపాయల నిధులతో ఎలివేటెడ్ కారిడార్ ఫ్లైఓవర్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేసిందని ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన డీపీర్ లు త్వరలోనే అందుబాటులోకి రానున్నాయని, అట్టి ప్రాంతాన్ని స్థానికులతో కలిసి ఎల్బీనగర్ బిజెపి నాయకులము పరిశీలించామని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పేర్కొన్నారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ కీలక అంశంపై మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పార్లమెంట్ సమావేశాలలో జరుగుతున్న ప్రమాదాలను ప్రస్తావిస్తూ, స్థానిక సమస్యలను కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గట్కరి కి వివరించడంతో, కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధుల మంజూరు సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఈఈ రమేష్, ప్రాజెక్ట్ ఇంచార్జ్ ధర్మారెడ్డి, స్థానికులు పోచబోయిన కృష్ణ యాదవ్, సత్యనారాయణ రావు, బిజెపి నాయకులు కొత్త రవీందర్ గౌడ్, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, మొరిశెట్టి సంతోష్ కుమార్, నాయిని శ్రీకాంత్ రెడ్డి, Ch. రవి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డీజీపీని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్‌పీఐ నేతలు



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్:** రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్‌పీఐ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర డీజీపీ శ్రీధర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న పలు సామాజిక, ప్రజాసంబంధిత అంశాలపై డీజీపీతో విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. ఈ భేటీలో ఆర్‌పీఐ పార్టీ నాయకులు అలాగే కుర్చుల్లాపూర్ గ్రామ మాజీ కోఆప్షన్ మెంబర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ చాలీసా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**వేంసూరు, విశాలభారతి:**

వేంసూరు మండల పరిధిలోని రామన్నపాలెం గ్రామంలో ఉప సర్పంచ్ పుచ్చకాయల శంకర్ రెడ్డి స్వగృహంలో హనుమాన్ చాలీసా భజన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ భజన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ కార్యదర్శి పాల వెంకటరెడ్డి, కార్యదర్శి కంటే వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, ఎక్స్ టెలికాం డైరెక్టర్ ప్రసాద్, అంబోజమ్మ, రేగళ్ల ప్రసాద్ రెడ్డి, గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామ నాయకులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, భక్త బృందం హాజరై హనుమాన్ చాలీసా పారాయణం చేసి పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. భజన కార్యక్రమం సందర్భంగా భక్తులు హనుమంతుని నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. గ్రామంలో శాంతి, సమృద్ధి, ప్రజల క్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో ఐక్యత, భక్తి భావం మరింత బలపడిందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య భజన కార్యక్రమంలో పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణంలో భాగస్వామ్యం కావడం పట్ల గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో సత్సంబంధాలను పెంపొందించడంతో పాటు యువతలో మంచి విలువలను సాటుతాయని పలువురు అభిప్రాయపడ్డారు. భజన అనంతరం ప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహించగా, గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో నిర్వాహకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఐఎన్‌టీయూసీ సత్తుపల్లి ఏరియా ఉపాధ్యక్షుడిగా తీగల క్రాంతి కుమార్

**ఉత్తర్వులు జారీ చేసిన ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు డా. సంజీవరెడ్డి, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్**

**సత్తుపల్లి, విశాలభారతి:**



సింగరేణిలో నూతనంగా ఏర్పడిన సత్తుపల్లి ఏరియాకు సంబంధించి ఐఎన్‌టీయూసీ ఆల్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌లు సత్తుపల్లి ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్‌గా తీగల క్రాంతి కుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తీగల క్రాంతి కుమార్ సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్‌లకు అత్యంత సన్నిహితుడిగా, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్‌కు ముఖ్య అనుచరుడిగా ఉంటూ, యూనియన్ బలోపేతానికి కృషి చేస్తూ ఎల్లప్పుడూ కార్మికుల సంక్షేమానికి కృషి చేసిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఈ నియామకంపై సత్తుపల్లి సింగరేణి కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కష్టపడి పని చేసిన వారిని గుర్తించి ఐఎన్‌టీయూసీ నాయకత్వం పదవులను కేటాయించడం సంతోషకరమని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో సత్తుపల్లి ఐఎన్‌టీయూసీ యూనియన్ బాధ్యతలు అప్పగించిన అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జిల్లా మంత్రివర్యులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రతి కార్మికుడి పక్షాన ముందుండి పోరాటం చేస్తూ, యూనియన్ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- **బొకేలు,శాలువాల బదులు విద్యార్థులకు ఉపయోగపడే సామగ్రి అందించాలి**
- **జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**భద్రాద్రి ప్రతినిధి, విశాలభారతి:**



ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.రానున్న నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ ఆరోగ్యం,ఆనందం,శాంతి,సమృద్ధి తీసుకురావాలని, జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా సాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి తనను కలిసేందుకు కార్యాలయానికి వచ్చే అధికారులు ,ప్రజాప్రతినిధులు,ప్రజలు బొకేలు, పుష్పగుచ్ఛాలు,శాలువాలు తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా బొకేలు, శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమేనని,అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు,పెన్నులు,పెన్సిళ్లు,తదితర అవసరమైన సామగ్రిని అందించాలని ఆయన సూచించారు. ఈ విధంగా అందించే సామగ్రి పేద విద్యార్థుల చదువుకు ఎంతగానో ఉపయోగపడుతుందని,సేకరించిన విద్యా సామగ్రిని త్వరలో అర్హులైన విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

## దశదినకర్మల్లో పాల్గొన్న ఆటో యూనియన్ సభ్యులు



**విశాలభారతి, కరకగూడెం:** మండలంలోని తాటిగూడెం గ్రామానికి చెందిన ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కొమరం సాంబశివరావు తండ్రి గారైన బాబు అనారోగ్యంతో మరణించారు.బుధవారం దశదినకర్మలకు ఆటో యూనియన్ సభ్యులు ఇంటికి వెళ్లి,మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## నర్సరీ పనులు వెంటనే ప్రారంభించాలి

**ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి**

**పాల్వంచ, విశాలభారతి:** కొత్త సర్పంచ్ ల ద్వారా వెంటనే నర్సరీ పనులు ప్రారంభించి బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి చేయాలని ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి ఆదేశించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందికి సమీక్ష సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వన మహోత్సవం ద్వారా నాటిన మొక్కలకు నీళ్లు పోపిస్తూ వాచ్ అండ్ వార్డు పేమెంటు ఇవ్వాలని సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా శాంక్షన్ అయినా ఇందిరమ్మ హౌసింగ్ లబ్ధిదారులకు 90 రోజులు మస్టర్ పేమెంట్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ చెన్నకేశవులు,ఏపీవో పోరండ్ల రంగా,ఈసీ పుల్లయ్య గ్రామపంచాయతీ కార్యదర్శులు,క్షేత్ర,సాంకేతిక సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## యువత అప్రమత్తంగా ఉండాలి

**బీజేపి చర్ల మండల అధ్యక్షులు నూప రమేష్**



**చర్ల: విశాలభారతి:** నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా, బాధ్యతాయుతంగా జరుపుకోవాలని బీజేపి చర్ల మండల అధ్యక్షులు నూప రమేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. మందు సేవనం, అతిగా విందులు, వీధుల్లో చిందులు వంటి చర్యల వల్ల అవాంఛనీయ మరియు ప్రమాదకర సంఘటనలు చోటుచేసుకునే అవకాశముందని ఆయన హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకల సమయంలో రోడ్డు ప్రమాదాలు, గొడవలు, అసభ్యకర మైన ఘటనలు పెరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత సంయమనం పాటిస్తూ, కుటుంబ సభ్యులు మరియు సమాజ భద్రతను దృష్టిలో పెట్టుకుని వేడుకలను జరుపుకోవాలని సూచించారు. అందరూ కలిసి ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని, చట్టాలు అతిక్రమించే చర్యలకు దూరంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బాధ్యతాయుత ప్రవర్తనతోనే నిజమైన ఆనందం సాధ్యమవుతుందని తెలిపారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడి దుర్మరణం



**మొయినాబాద్ , విశాలభారతి:** గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు దుర్మరణం చెందిన దుర్ఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హైదరాబాద్‌బీజాపూర్ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన యువకుడు బక్కరెడ్డి రఘునాథ్ రెడ్డి (23) వృత్తి, వ్యవసాయం బుధవారం మధ్యాహ్నం నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తన బంధువులను పరామర్శించి తిరిగి నగరం నుంచి చేవెళ్ల వైపు (TS11 ER 3145) నెంబర్ గల తన ద్విచక్ర వాహనంపై మల్కాపూర్ తన గ్రామానికి వెళ్తుండగా మార్గ మధ్యలో మొయినాబాద్ లోని హైదరాబాద్‌బీజాపూర్ రహదారి పక్కన ఉన్న తాజ్ హోటల్ సమీపానికి చేరుకోగా చేవెళ్ల నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం అతివేగంతో ఎదురుగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. బక్కరెడ్డి రఘునాథ్ రెడ్డి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని బక్కరెడ్డి రఘునాథ్ రెడ్డి మృతదేహాన్ని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## స్వర్గ రథంను అందచేసిన గుగ్గిళం రాజేశ్వర్ గౌడ్



**నిజామాబాద్, విశాలభారతి:** మాక్లూర్ మండలంలోని పెద్ద బొర్రం కె లోగుగ్గిళం రాజేశ్వర్ గౌడ్ వారి తల్లితండ్రులు గుగ్గిలం చంద్ర గౌడ్ గుగ్గిలం సాయవ్వ గౌడ్ ల జ్ఞాపకార్థంగా 3 లక్షల రూపాయలతో స్వర్గ రథం వాహనాన్ని కొనుగోలు చేసి గ్రామ అభివృద్ధి కమిటీ వారికి అందచేశారు. మాజీ సర్పంచ్ అయిన గుగ్గిలం రాజేస్వర్ గౌడ్ గ్రామ అభివృద్ధి తో పాటు గ్రామంలో ఎటువంటి సమస్య వచ్చిన ప్రజలకు అందుబాటులో ఉండి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ తన సొంత గ్రామము, ప్రజల పట్ల అండగా ఉంటూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా వీడీసీ సభ్యులు రాంపూర్ గంగాధర్, మట్ట రాము, మోహన్, రాజేశ్వర్ మరియు గ్రామస్థులు, యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేశ్వర్ గౌడ్ దంపతులను శాలువా, పూలదండలతో ఘనంగా తో సన్మానించినారు.

## ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**జక్కల వారి గూడెం సర్పంచ్ జక్కల రేవతి మహేష్**



**మునుగోడు, విశాలభారతి:** ప్రజలందరికీ జక్కల వారి గూడెం సర్పంచ్ జక్కల రేవతి మహేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గతాన్ని సమీక్షించుకుంటు సరికొత్త నూతన ఉత్తేజం తో ముందుకు సాగాలని నిర్దిష్ట లక్ష్యలను రూపొందించుకొని యువత తమ ఆశయ సదనకై కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు.2026వ సంవత్సరం లో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని అనుకున్న లక్ష్యలను సాధించాలని తెలిపారు.

## మలేసియాలో యువకుడు మృతి



**మృతి దేహం గురువారం స్వగ్రామానికి**

**నిజామాబాద్, విశాలభారతి:** ఇందల్వాయి మండలంలోని మెగ్యా నాయక్ తండాకు చెందిన మలావత్ రవి అనే వ్యక్తి బతుకుదెల కోసం విదేశాలకు వెళ్లిన మాలావత్ రవి అనే యువకుడు అనారోగ్యంతో 25 12 25 రోజున కజిన్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోజు అనారోగ్యంతో మలావత్ రవి మరణించాడు. అన్న విషయం తెలిసిన వెంటనే తాజా మాజీ ఎంపీపీ రమేష్ నాయక్ ను సాంప్రదించగా వెంటనే మాజీ ఆర్టీసీ చేర్మెన్ మాజీ మ్మెల్యే ను సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కు తెలిసిన వ్యక్తులకు ఫోన్ చేసి వెంటనే సమాచారం అందించి పూర్తి సహకారంతో మృతదేహం గురువారం రోజు ఇందల్వాయి మండలంలోని మెగ్య నాయక్ తండాకు చేరుతుందని కుటుంబ సభ్యులకు వివరించగా కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా నేనున్నాను అంటూ భరోసా ఇచ్చి ధైర్యం చెప్పారు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్. బాజిరెడ్డి గోవర్ధన్‌కి కుటుంబ సభ్యులు బంధువులు, మాజీ ఎంపీటీసీ హుసేన్ నాయక్ ధన్యవాదాలు తెలిపారు.

## వైద్యులు సమయ పాలన పాటించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**విశాలభారతి, రామగుండం:** బుధవారం (రామగుండం) గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో వైద్యులు సమయ పాలన పాటిస్తూ విధులకు తప్పకుండా హాజరుకావాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జనరల్ ఆసుపత్రి లోని క్రిటికల్ కేర్, ఆర్థోపెడిక్ సర్జరీ బ్లాక్ లను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల నుంచి తమకు ఎటువంటి ఫిర్యాదులు రాకుండా వైద్య సిబ్బంది సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాళ్ సింగ్, డాక్టర్ లు కృపాబాయి,రాజు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోలీసుకు క్రమశిక్షణ కీలకం

- ప్రతి ఒక్క పోలీసు కు విధులలో నిజాయితీ తపనిసరి
- ప్రతి ఒక్క పోలీసు కు సమానమైన విధులను కేటాయించాలి
- ఆయుధాలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ఉండాలి



**విశాలభారతి, ఆదిలాబాద్:**

సాయుధ పోలీసు సిబ్బందికి క్రమశిక్షణతో పాటు నిజాయితీ తప్పనిసరిగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. వార్షిక తనిఖీలలో భాగంగా ఈరోజు స్థానిక పోలీసు సాయుధ ముఖ్య కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించడం జరిగింది. మొదటగా హెడ్ క్వార్టర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి పూల మొక్క అందజేసే స్వాగతం పలికారు, సాయుధ పోలీసు సిబ్బందిచే ఏర్పాటుచేసిన గౌరవ వందనాన్నీ జిల్లా ఎస్పీ స్వీకరించి, సిబ్బందితో మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. సిబ్బందికి కేటాయించిన కిట్ ను పరిశీలించి వారికి సంబంధించిన ఆర్టికల్స్ ను వారికి అందజేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ విధులను నిర్లక్ష్యాన్ని వహించకూడదని తెలిపారు. సిబ్బంది కేటాయించిన విధులను సమయపాలన పాటిస్తూ సక్రమంగా నిర్వహించాలి అని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విధులకు అనవసరంగా గైర్హాజరైన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు సాయుధ కార్యాలయంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క ఆయుధాన్ని పూర్తిగా శుభ్రపరుస్తూ ఉండాలని తెలిపారు. యువ పోలీసులకు సాంకేతికపరమైన విధులను కేటాయించడం జరుగుతుందని, ఉత్సాహం ఉన్నవారికి సంబంధిత విభాగాలలో విధులను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తినప్పుడు సాయుధ పోలీసులు సంసిద్ధంగా ఉంటూ ఎల్లవేళలా అప్రమత్తమై ఉండాలని సూచించారు. విధులలో ఎలాంటి సమస్యలున్న, ఇబ్బందులున్న తన వద్దకు వచ్చి తెలియజేయాలని వాటిని సత్వరమే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. సిబ్బంది వారికి ఉన్నటువంటి సెలవు దినాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్పెషల్ పార్టీ సిబ్బంది విధులలో లాఠీని తప్పకుండా తీసుకువెళ్లాలని సూచించారు. సిబ్బంది విధులను రొటేషన్ పద్ధతిలో నిర్వహించాలని అధికారులకు సూచించారు. పోలీసు సిబ్బందికి ప్రతి ఒక్కరికి విడతలవారీగా సమానమైన విధులు కేటాయించి ఎలాంటి భేద భావాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా పోలీస్ హెడ్ క్వార్టర్ లో ఉన్న మోటార్ వెహికల్ అధికారి కార్యాలయాన్ని మరియు పోలీసులు వినియోగిస్తున్న వాహనాలను, వాటి రికార్డులను పరిశీలించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని స్టోర్స్ విభాగాన్ని పరిశీలించారు. తదుపరి హోంగార్డ్ కార్యాలయము ను పరిశీలించి హోంగార్డు సిబ్బంది చేస్తున్న విధులపై పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరి పూర్తి వివరాలను తెలుసుకొని వారు సర్వీస్ నందు చేసిన విషయాలను ఒక రికార్డు నందు పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టీ మురళి, ఎన్ చంద్రశేఖర్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు రాకేష్, గోపి,విజయ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జంగం కుంటను ను కబ్జా కొరల్లో నుంచి రక్షించాలి

**సీపీఐ ఎం వినతి**




**శేరిలింగంపల్లి, విశాలభారతి:** శేరిలింగంపల్లి మండలం కొండాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 134లో ఉన్న జంగం కుంట చెరువు 2.35 ఎకరాల విస్తీర్ణంలో ఉందని, కొందరు కబ్జాదారులు చెరువును ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు సీపీఎం శేరిలింగంపల్లి కార్యదర్శి సి.శోభన్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శోభన్ మాట్లాడుతూ 1954 నుంచి కాసర పహాని రికార్డులో ఆ చెరువు ఉందని అన్నారు. ఇటీవలి కాలంలో కొందరు వ్యక్తులు నీటితో కళకళలాడుతున్న కుంటను కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని అన్నారు. చెరువులో మట్టితో పూడ్చి చెరువు ఆనవాళ్లు లేకుండా చేయాలని చూస్తున్నారని అన్నారు. ఈ విషయంపై ఇప్పటికే తహసీల్దార్‌కు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశామని, అయినప్పటికీ చర్యలు తీసుకోలేదని అన్నారు. అలాగే ఈ విషయంపై లోకాయుక్తలోనూ ఫిర్యాదు చేశామని, అందులో స్థానిక రెవెన్యూ అధికారులు కూడా ఆ స్థలం చెరువు స్థలంగా పేర్కొంటూ నివేదిక ఇచ్చారని తెలిపారు. కనుక వెంటనే హైడ్రా స్పందించి చెరువును యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని కోరారు. చెరువును కబ్జా నుంచి రక్షించాలని, కబ్జాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జోన్ కార్యవర్గ సభ్యులు వి.మాణిక్యం, కె.కృష్ణ, ఎన్.వరుణ్ పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**బండ కార్తిక రెడ్డి**



**సికింద్రాబాద్,విశాలభారతి:** పార్టీ బలోపేతం చేయడంలో అందరూ సమన్వయంతో పనిచేయాలి బండ కార్తిక చంద్రారెడ్డి. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి కొత్తగా నియమితులైన బిజెపి జిల్లా ఆఫీస్ బేరర్లకు బండ కార్తీక చంద్రారెడ్డి అభినందించారు. ఉపాధ్యక్షులుగా కందాడి నాగేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కనకట్ల అరవింద్ కుమార్, కార్యదర్శిగా ఉడుత శారద మల్లేష్, మద్దెర్ల శ్యామ్ సుందర్ , మీడియా కన్వీనర్ గా నారావారి అజయ్ నాయుడు నియమితులైన సందర్భంగా బుధవారం తార్నాకలో కార్తీక రెడ్డి నివాసంలో వారంతా మర్యాదపూర్వకంగా కలిశారు. దీన్ని పురస్కరించుకొని కార్తిక రెడ్డి నూతనంగా పదవులను అలంకరించిన వారికి పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్తిక రెడ్డి మాట్లాడుతూ జిహెచ్ఎంసి , అసెంబ్లీ ఎన్నికలలో బిజెపిని బలోపేతం చేయడంలో, పార్టీని విజయం వైపు నడిపించడంలో అందరూ సమన్వయంతో కృషి చేయాలని ఈ సందర్భంగా వారికి సూచించారు.

## కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ బదిలీ

**కీసర ఆర్డీఓగా రానున్న ఎస్ రాజేష్ కుమార్**



**కీసర, విశాలభారతి :** బుధవారం కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ బదిలీ అయ్యారు కావున కీసర ఆర్డీఓ గా రానున్న ఎస్ రాజేష్ కుమార్. గతంలో కీసర తహసీల్దార్ గా విధులు నిర్వహించిన రాజేష్ కుమార్ 2023 లో కీసర ఆర్డీఓ గా కూడా విధులు నిర్వహించరు.ప్రస్తుతం కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డిని రోడ్ ట్రాన్స్పోర్ట్ , హౌసింగ్ బిల్డింగ్స్ కి ట్రాన్సఫర్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం.

## గ్రామీణ అభివృద్ధి బలోపేతం దిశగా

**జనవాడ గ్రామాన్ని సందర్శించిన సీబీఐటీ యూబీఏ బృందం**




**హైదరాబాద్, విశాలభారతి:** చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అటానమస్), హైదరాబాద్, తెలంగాణకు చెందిన స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ అధ్యాపకులు మరియు విద్యార్థులతో కూడిన యూన్నత్ భారత్ అభియాన్ బృందం జనవాడ గ్రామాన్ని సందర్శించింది. ఈ పర్యటన ద్వారా గ్రామంలోని సామాజిక బలాలు, వ్యవసాయ విధానాలు మరియు అభివృద్ధి అవకాశాలను అధ్యయనం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. యూబీఏ కోఆర్డినేటర్ డా. టి. ఎస్. పూర్ణచంద్రిక నేతృత్వంలో జరిగిన ఈ పర్యటనలో బృందం గ్రామస్థులతో పరస్పర చర్చలు నిర్వహించి, గ్రామంలో ఉన్న చురుకైన వ్యవసాయ సంస్కృతి, సమూహ భాగస్వామ్యం మరియు అభివృద్ధి పట్ల వారి నిబద్ధతపై విలువైన అవగాహనను పొందింది. జనవాడ గ్రామం ప్రధానంగా వరి, వేరుశెనగ పంటల సాగు, పశుపోషణ మరియు చిన్న స్థాయి వ్యాపారాలపై ఆధారపడి ఉన్న చురుకైన గ్రామీణ సమాజంగా నిలుస్తోంది. గ్రామంలో పాఠశాలలు, క్రియాశీల స్వయం సహాయక సంఘాలు మరియు ఉత్సాహభరితమైన ప్రజలు ఉండటం వలన అభివృద్ధికి గట్టి పునాది ఉందని స్పష్టమైంది. ఈ పర్యటనలో మౌలిక వసతుల అభివృద్ధి, ఆరోగ్య సేవల అందుబాటు, స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యాలు మరియు నైపుణ్యాభివృద్ధి వంటి రంగాల్లో మరింత సహకారం అందించాల్సిన అవసరాన్ని బృందం గుర్తించింది. ఈ సందర్భంగా స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగాధిపతి డా. ఎస్. సరస్వతి మాట్లాడుతూ, ఈ గ్రామ పర్యటన విజయవంతంగా జరిగినందుకు సంతోషం వ్యక్తం చేశారు. యూన్నత్ భారత్ అభియాన్ కింద గ్రామీణ అభివృద్ధి ప్రయత్నాలను బలోపేతం చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆమె ప్రశంసించారు.

## కేశంపేట పిఎస్‌ను ఆమన్ గల్‌లో కల్పితే తగ్గేదేలే

- ఎమ్మెల్యేకు తమ గోడును విన్నవించిన మండల నాయకులు
- డీజీపీని కలిసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కేశంపేట, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ కమిషనరేట్లను పునర్వ్యవస్థీకరణ చేస్తూ నిర్ణయం తీసుకోవడంతో నూతనంగా ఏర్పాటుచేసిన ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోకి షాద్ నగర్ చేరింది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన గెజిట్ లో షాద్ నగర్,ఆమన్ గల్ లను కలిపి ఒక డీసీపీ జోన్ గా ఏర్పాటు చేశారు.షాద్ నగర్ ఏసిపి పరిధిలో చౌదరిగూడెం,కొందుర్గు,కొత్తూరు, నందిగామ,షాద్ నగర్ ప్రాంతాలు ఉండగా ఆమన్ గల్ ఏసిపి పరిధిలో ఆమన్ గల్, కేశంపేట, మాడ్గుల, తలకొండపల్లి మండలాలు ఉన్నాయి.అయితే షాద్ నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండలం ఆమన్ గల్ ఏసిపి పరిధికి వెళుతుండగా,మిగతా పోలీస్ స్టేషన్లను షాద్ నగర్ ఏసిపి పరిధిలోకి తీసుకువచ్చారు. కేశంపేట పిఎస్ ను ఆమన్ గల్ ఏసిపి పరిధిలోకి మారుస్తున్నారన్న ప్రచారం నేపథ్యంలో మండలంలో అసంతృప్తి నెలకొంది.కేశంపేట మండలంను తిరిగి షాద్ నగర్ ఏసిపి పరిధిలోకి తీసుకురావాలనే వారి ఆందోళన రోజురోజుకు పెరుగుతుంది. బుధవారం షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలానికి సంబంధించిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మండలానికి చెందిన సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే ను కలిసి కేశంపేటను షాద్ నగర్ ఏసిపి పరిధిలోకి తీసుకురావాలని విన్నవించారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని ఈవిషయంలో తగ్గేదేలేదని వాళ్ళు ఎమ్మెల్యేకు తమ గోడును విన్నవించారు. తిరిగి కేశంపేట మండలాన్ని షాద్ నగర్ పరిధిలో చేర్చేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడతానని, ఈ విషయంలో డీజీపీని కూడా కలిసినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## శిశు మందిర్ పాఠశాలలు దేశానికి చాలా అవసరం




**విశాలభారతి, ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి:** ఇచ్చోడ మేజర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ కొడప జలై జాకు దేశ భక్తులను అందించే సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలు దేశానికి చాలా అవసరం అని ఇచ్చోడ నూతన సర్పంచ్ కొడప జలై జాకు అన్నారు. ఇచ్చోడ మండల కేంద్రము లోని స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో పోషకుల సమావేశం మరియు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పోషకులను ఉద్దేశించి మాట్లాడుతూ శిశు మందిర్ లో చదువు కునే పిల్లలకు చదువుతో పాటు సంస్కారం, దేశభక్తి అలవడతాయి అని అన్నారు. ఉపసర్పంచ్ లోక శిరీష్ రెడ్డి గారు మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఇంగ్లీష్ మీడియం లో బోధించడం అభినందనీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్,ఉప సర్పంచ్,మరియు వార్డు సభ్యుల కు సన్మానం చేశారు.ఫుడ్ ఫెస్టివల్ లో విద్యార్థులు తయారు చేసిన రకరకాల వంటకాలు, ప్రదర్శన లు అతిథులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొల్లూరి చంద్రశేఖర్,గుమ్మడి భీమ్ రెడ్డి, నిమ్మల సంతోష్ రెడ్డి,నిమ్మల శివారెడ్డి,పాఠశాల కమిటీ సభ్యులు రాజేందర్,సుదర్శన్,అన్నేల లక్ష్మన్,సంతోష్ మరియు 75 మంది పోషకులు పాల్గొ న్నారు.

## అఖిల భారత మత్స్యకారులు మత్స్య కార్మిక సమాఖ్య

**తెలంగాణ రాష్ట్ర కమిటీ**

**సికింద్రాబాద్, విశాలభారతి:**



తెలంగాణ రాష్ట్రం నుండి జాతీయ కార్యదర్శిగా లెల్లెల బాలకృష్ణ, జాతీయ కమిటీ సభ్యులుగా గోరెంకల నరసింహ, కొప్పు పద్మ, గొడుగు వెంకట్, బక్కి బాలమణిలను ఏకగ్రీవంగా సమావేశం ఎన్నుకోవడం జరిగింది, కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా మత్స్య పరిశ్రమ అభివృద్ధి మత్స్యకారుల సంక్షేమానికి వచ్చే 2025 26సం. బడ్జెట్లో రూ. ఒక లక్ష కోట్లు కేటాయించి ఖర్చు చేయాలని, దేశ వ్యాప్తంగా బలమైన సహకారంగ నిర్మాణానికి మత్స్య సొసైటీల అభివృద్ధికి ఖర్చు చేయాలని, ప్రతి మత్స్య సొసైటీ కి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని లెల్లెల బాలకృష్ణ నూతనంగా ఏఐఎఫ్ డబ్ల్యూ ఎఫ్ జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన బాలకృష్ణ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం మత్స్య సొసైటీలతో సంబంధం లేకుండా వృత్తి రాని వారందరికీ డిజిటల్ ఐడెంటి కార్డుల పేరుతో మత్స్య సహకార సంఘాలను నిర్వీర్యం చేయాలనే కుట్ర చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిజమైన మత్స్యకారులందరూ ఈ అనాలోచిత చర్యల వల్ల తీవ్రంగా నష్టపోవడమే గాక సొసైటీలు, సాహకార రంగ వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటదని, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న మత్స్యకారులు దీని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అఖిల భారత మత్స్యకారులు మత్స్య కార్మిక సమాఖ్య జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాలు నిన్న తేదీ 30/12/2025 విశాఖపట్నం నగరంలో జరిగాయి. ఈ సమావేశాలకు ముఖ్యఅతిథిగా సిఐటియు జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ కే.హేమలత, సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పూలు విల్లైస్టాన్లీ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్సిడిసి రుణాలు నిలిపివేసింది రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ద్వారా ఎన్సిడిసి రుణాలు మత్స్య సహకార సంఘాలకు నేరుగా ఆర్థిక సాయం అందించాలి, సంక్షేమ పథకాలను పారదర్శకత్వంతో అవినీతి లేకుండా అమలు చేయాలి, నేటికీ వందలాది మంది వృత్తి ప్రమాదంలో చనిపోయి రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానం ఎక్స్రేషియో ఇన్సూరెన్స్ అందక దిక్కుతోచని పరిస్థితుల్లో ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నాయి. పెండింగ్ లో ఉన్న ఇన్సూరెన్స్ / ఎక్స్ గ్రేషియో బాధితులకు ప్రత్యేక ప్యాకేజీ ద్వార వెంటనే ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని, మత్స్యకారులు మరణిస్తే ఇన్సూరెన్స్ ఎక్స్ గ్రేషియో దేశవ్యాప్తంగా ఒకే విధంగా పథకం అమలు చేయాలని మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశంలో తెలంగాణ రాష్ట్రం నుండి ఏఐఎఫ్ డబ్ల్యూ ఎఫ్ సంఘం జాతీయ కార్యదర్శిగా లెల్లెల బాలకృష్ణ, జాతీయ కమిటీ సభ్యులుగా గోరెంకల నరసింహ, కొప్పు పద్మ, గొడుగు వెంకట్, బక్కి బాలమణిలను ఏకగ్రీవంగా సమావేశం ఎన్నుకోవడం జరిగింది,

## ఇచ్చోడ మేజర్ గ్రామపంచాయతీకి కొత్త శకం 'జలై జాకు'



- గత ఐదు సంవత్సరాలనుండి కష్టసుఖాల్లో ప్రజల చెంతకు
- తన సేవను గుర్తించి పట్టం కట్టిన ప్రజలు
- వారసత్వ సర్పంచ్ వ్యవస్థను తిరస్కరించిన ప్రజలు..!
- ఇచ్చోడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా జలై జాకు

**విశాలభారతి, ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు తమ సంకల్పాన్ని స్పష్టం చేశారు. గత ఐదు సంవత్సరాలుగా నిరంతర సేవతో ప్రజల మనసులు గెలుచుకున్న ఆదివాసీ నాయకుడు జలై జాకు, ను సర్పంచ్ గా గెలిపించి 'వారసత్వ' బంధాన్ని బద్దలుకొట్టి, అద్భుత విజయం అందించారు. సామాన్యుడు , ప్రజాసేవ చేయాలని పరితపించేవారు కూడా ప్రజల ఆశీర్వాదంతో నాయకత్వ స్థానాన్ని చేరగలడని ఈ సర్పంచ్ ఎన్నికలు రుజువు చేశాయి. జలై జాకు పేరు గత కొన్నేళ్లుగా ఇచ్చోడ మండలం అంతటా వినిపిస్తోంది. అధికారంలో లేకపోయినా, ప్రజలతో మమేకమై గ్రామ సమస్యలను పట్టించుకొని తాను సేవ చేసిన కార్యక్రమాలు ఆయన పనిచేసే తీరును చూపించాయి. ఏ సమస్య వచ్చినా ముందుండి స్పందిస్తాడన్న నమ్మకం ప్రజల్లో బలపడింది. అధికారంలో లేకుండానే ఇలా పనిచేస్తే, పదవి ఇస్తే ఇంకా మంచిగా చేస్తాడనే విశ్వాసమే జలై జాకు విజయానికి ప్రధాన కారణమని గ్రామస్థులు అంటున్నారు.

**'వారసత్వ సర్పంచ్ వ్యవస్థ'ను ప్రజలు తిరస్కరించిన ప్రజలు..**

ఇచ్చోడ మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవి గత 15 సంవత్సరాల నుండి ఒకే కుటుంబానికే పరిమితమై ఉండేది. ఈసారి మాత్రం ప్రజలు మార్పును ఇష్టపడ్డారు. జలై జాకు ఆదివాసి ఉద్యమ నాయకుడిగా, న్యాయం వైపు ఎల్లప్పుడూ నిలబడే వ్యక్తి అని ప్రజల్లో మంచి పేరు ఉంది. ఇదే ఆయనకు కలిసి వచ్చిన అంశముగా చెప్పుకోవచ్చు.. దీంతో ఆధిపత్య ధోరణికి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా "సర్పంచ్ పదవి వారసత్వం కాదు.. సేవ చేసే వాడిదే" అని తీర్పు ఇచ్చారు. పోటీ ఉత్కంఠభరితంగా సాగింది. గత 15 సంవత్సరాల నుండి మూడు పర్యాయాలు వరుసగా సర్పంచ్ గా పని చేసిన దేవానంద్, జలై జాకు ఇద్దరు ప్రధాన అభ్యర్థులు తమవంతుగా కఠినంగా ప్రచారం చేశారు. నువ్వా--- నేనా అన్నట్టుగా ప్రతి ఓటు కీలకమైన పరిస్థితిలో చివరి నిమిషం వరకు తేడా అతి స్వల్పంగా ఉండేది. అయితే, ఎన్నికల చివరి రోజు వరకు గ్రామ ప్రజలు స్పష్టంగా చెప్పిన మాట.. "సేవ చేసిన వాడికి మా ఓటు." అదే నిర్ణయం చివరికి ఫలితాల్లో ప్రతిఫలించింది. ఓట్ల లెక్కింపు ముగిసే సరికి జలై జాకు స్పష్టమైన మెజారిటీతో విజేతగా నిలిచారు.

**ప్రజలు గెలిపించిన నాయకుడు.. జాకు**

ఇచ్చోడ మేజర్ వంటి పెద్ద గ్రామపంచాయతీలో ఒక ఆదివాసి అభ్యర్థి విజయం సాధించడం ప్రత్యేకమైన సంఘటనగా నిలిచింది. గత 30 సంవత్సరాల నుండి జలై జాకు, వారి కుటుంబ సభ్యులు మండలంలోని తలమద్రి గ్రామ సర్పంచ్ గా సేవలందించారు. గిరిజన సమాజం మాత్రమే కాకుండా గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు సమానంగా జలై జాకు పక్షాన ఓటేశారు. ఇది కేవలం ఒక వ్యక్తి గెలుపు మాత్రమే కాదు; సమానత్వం, ప్రజాస్వామ్య నైతిక విలువలు, సామాజిక చైతన్యం గెలిచిన విజయం అని చెప్పవచ్చు. జలై జాకు విజయం ఇచ్చోడ మేజర్ గ్రామపంచాయతీకి కొత్త దిశని చూపించింది. గతంలో కొందరి చేతుల్లోనే ఆపాదించబడి ఉండే ప్రజాప్రభుత్వం, ఈసారి నిజమైన ప్రజాహిత నాయకుడిని ఎంచుకుంది. అతని విజయం సామాన్య ప్రజల శక్తిని మరోసారి నిరూపించింది. పదవి కాదు.. సేవే నాయకుడిని నిలబెడుతుంది అనే సందేశాన్ని ఈ ఎన్నికలు స్పష్టంగా తెలియజేశాయి. గ్రామ అభివృద్ధికి జలై జాకు నాయకత్వం మార్గదర్శకంగా నిలుస్తుందని ప్రజలు విశ్వసిస్తున్నారు.

## అక్రమ షెడ్ల నిర్మాణాలపై పట్టింపేది ?

- నిబంధనలు పాటించని అక్రమ నిర్మాణాలపై చర్యలేవి ?
- భారీగా ప్రభుత్వ ఆదాయానికి గండి !
- అక్రమ షెడ్ల నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారి చర్యలు శూన్యం



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** కాసులు ఇస్తే అనుమతులతో పనిలేదు. ఎలాంటి నిర్మాణమైన చకచక కానియేచ్చు. ఫిర్యాదులు వస్తే మాత్రం మా దృష్టికి రాలేదు పరిశీలిస్తాం అంటూ బుకాయిస్తారు. భవిష్యత్తులో తమకు ఎలాంటి ఇబ్బంది రావద్దు అనే దూరదృష్టితో అక్రమ నిర్మాణాలకు నోటీసులు జారీ చేసి మమా అనిపిస్తారు. చర్యలు ఏవి..? అని ప్రశ్నిస్తే మాత్రం నోటీసులు ఇచ్చాం, టాస్క్ ఫోర్స్ కు తెలియజేశాం, ఇక మా చేతులో ఏమీ లేదు అంటూ తప్పించుకుంటారు. కానీ నిరుపేదలు బలహీనులపై మాత్రం ప్రతాపం చూపించి ముందు వెనుక చూడకుండా కూల్చివేతలు చేయిస్తారు. ఇది తుర్క యంజాల్ టౌన్ ప్లానింగ్ అధికారులు చేస్తున్న నిర్వాహకం. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడలో అక్రమ షెడ్డు నిర్మాణం అధికారుల కళ్ళముందే పూర్తికావస్తుంది. కానీ నేటి వరకు అధికారులు అటువైపు చూసిన దాఖలాలు లేవు. వ్యాపార సముదాయాలకు కావాల్సిన షెడ్డు నిర్మాణాలు వెలుస్తున్నాయి. వ్యాపార కేంద్రాలకు ట్యాక్స్‌ను విధించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం, అక్రమ నిర్మాణాలపై రెట్టింపు పన్నులు విధించకపోవడంతో అనుమానాలకు తావిస్తున్నది. నిబంధనలు పాటించని వారిపై ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటాం. అక్రమ నిర్మాణాలపై విచారణ చేపట్టి, నిబంధనల మేరకు కఠిన చర్యలు చేపడతాం. ట్యాక్స్ విధింపు, వ్యాపార కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష చేస్తాం. అధికారుల దృష్టికి వచ్చిన అన్ని అంశాలపై దృష్టి సారిస్తాం. వ్యాపార కేంద్రాల నిర్వహణపై ప్రత్యేకంగా విచారిస్తాం అని అధికారుల మాట వరకే పరిమితం అవుతున్నాయి. మన్నెగూడ లోని అక్రమ షెడ్డు పెద్ద ఎత్తున నిర్మిస్తున్నారు. దీనిపై ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు

## పాత నేరస్థులపై నిఘా పెట్టాలీ

- మర్పల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి




**విశాలభారతి, మర్పల్లి:** వివిధ కేసుల్లో ఉన్న పాత నేరస్తులపై నిఘా పెట్టి వారి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మర్పల్లి పోలీస్ స్టేషన్ ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఎస్సై అబ్దుల్ రావు పోలీసులతో వందనం చేయించి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ లోనిపలు రిజిస్టర్లను పరిశీలించారు. కేసుల వివరాలను వాటి పురోగతి ఎస్సై అబ్దుల్ రావుకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఆత్మహత్యలను కౌన్సెలింగ్ ద్వారా తగ్గించాలనీ, రోడ్ ప్రమాదాలను జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు రోజు వారిగా నిర్వహించాలన్నారు. పాత నేరస్థుల మీద నిఘా ఉంచి వారి కదిలికలను గమనించాలన్నారు. పాత కేసులను త్వరిత్య గతంగా పరిష్కారమయ్యే విధంగా పలు చర్యలు చేపట్టాలని సూచనలు చేశారు. ఫ్రెండ్లీ పోలీస్ విధానంతో ప్రజల పట్ల స్నేహపూర్వకంగా మెలిగి వారి మన్నలను పొందాలన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ప్రతి ఫిర్యాదు దారునితో పూర్వకంగా ఉంటూ వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని ఆయన పేర్కొన్నారు. వీరి వెంట సిఐ వెంకట్ , పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ భగవాన్ నామస్మరణం చేయాలి

- వెంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి
- శ్రీ ధనలక్ష్మి వెంకటేశ్వర కళ్యాణోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడెం రాముల యాదవ్



**మర్పల్లి, విశాలభారతి :** ప్రతి ఒక్కరు భక్తి భావనలవర్చుకొని భగవంతుని నామస్మరణ చేయాలని దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర గుట్ట వద్ద శ్రీ జ్ఞానేశ్వరి మాత ఆధ్వర్యంలో శ్రీ ధనలక్ష్మి వెంకటేశ్వర కళ్యాణం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులను తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూచింతన అలవర్చుకొని భక్తి మార్గంలో నడవాలని దీంతో మానసిక ప్రశాంతత లభించడమే కాకుండా జీవితంలో ఉన్నత స్థాయికి ఇది ఎందుకు దోహదం చేస్తుందన్నారు. ఆలయ అభవృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని దేవాలయ నిర్మాణానికి ప్రతి భక్తుడు నడుం బిగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శతల్లి రంగారెడ్డి, వడ్ల వెంకటేశం, శ్రీనివాస్ రెడ్డి (లడ్డు), గోవర్ధన్ రెడ్డి, సంతోష్ రెడ్డి, మంగలి వెంకట్, వడ్ల సాయి, గ్రామస్తులు మహిళలు భజన భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సాహసమే ఊపిరిగా..

‘కేజీఎఫ్’ ఫ్రాంచైజీ చిత్రాల తర్వాత కన్నడ అగ్ర నటుడు యశ్ నటిస్తున్న పాన్ ఇండియా గ్యాంగ్‌స్టర్ డ్రామా ‘టాక్సిక్’. ‘ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్’ ఉపశీర్షిక. దర్శకురాలు గీతూమోహన్ దాస్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో ముగ్గురు కథానాయికలు నటిస్తారని వార్తలొచ్చాయి. ఇప్పటికే కియారా అద్వాణీ, హ్యూమా ఖురేషీ ఫస్ట్‌లుక్‌స్‌ని విడుదల చేయగా..వాటికి మంచి స్పందన లభించింది. తాజాగా ఈ సినిమాలో లేడీ సూపర్‌స్టార్ నయనతార కూడా భాగమవుతున్నది. బుధవారం ఆమె ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో ఆమె గంగ అనే పాత్రలో కనిపించనుంది. మోడ్రన్ డ్రెస్‌లో చేతిలో గన్ పట్టుకొని కాసినో ద్వారం వద్ద ఉన్న నయనతార లుక్ ఆకట్టుకునేలా ఉంది. ధైర్యం, సాహసం ఊపిరిగా గంగ పాత్ర శక్తివంతంగా సాగుతుందని, కథాగమనంలో కీలకంగా ఉంటుందని మేకర్స్ తెలిపారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ పతాకాలపై వెంకట్ కె నారాయణ, యశ్ నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.